# సామాన్యుడి కసి



ఒకటో తారీఖు ఉదయం :

"ఈ వేళ కాఫీపొడి అయిపోయింది. పొరుగింటి పిన్నిగారిని ఎలాగో ఉబ్బేసి రెండు చెంచాలు తెచ్చి ఈ వేళ్టికి గడిపాను. మీ కేం పట్టదు. నా చావు నేను ఛస్తున్నాను."

"ఈ వేళ జీతాలొస్తాయి."

"పంచదార, బియ్యం. . ."

"ఈ వేళ జీతాలొస్తాయి."

"ఇంట్లో ఎలా తిరుగుతున్నానో మీ కేం పట్టదు. చిరిగిపోయిన జాకెట్టు, చినిగిపోయిన చీర. కుట్టుకోలేక ఛస్తున్నాను. . ."

"ఈ వేళ జీతాలొస్తాయి."

"ఆ పసివాడిని చూశారా? విరోచనాలు."

"ఈ వేళ జీతాలొస్తాయి."

"పొద్దాక అదే పదం. ఇదంతా నా కోసమే నన్నట్టు. నేను వెర్రి గంగిర్లెత్తి పోతుంటే మీరు శాంతంగా ఏం పట్టనట్టు ఆ పాడు పేపర్లు దిద్దుకుంటూ కూర్చుంటారు."

పేపర్లు దిద్దుతున్న నరసయ్య పంతులు ఎర్రసిరా కలం ముడిచి వింటున్నాడు.

"ఏమే! నేను సుఖంగా, శాంతంగా ఉండటం నీకు గిట్టదా? నీతోపాటు నన్నూ వెర్రిగంగిర్లు ఎత్తించుకోమంటావా? ఇద్దరం కలిసి నృత్యం చేసి ఇరుగు పొరుగు వాళ్ళకు టిక్కెట్టు లేకుండా సినిమా చూపిద్దామంటావా?"

"ఛీ! ఛీ! మాట్లాడితే ఇది. నన్నొక శత్రువుని చూసినట్టు చూడటం. ఇంట్లోకి కావలసినవి చెప్పటంకూడా తప్పే. అంతా నా కోసమే అయినట్టు. నేనే ఊడ్చుకు తింటున్నట్టు."

"నోరు ముయ్యి." క్లుప్తంగా అరిచాడు నరసయ్య పంతులు.

"వంట అయింది. స్నానం చేసి రండి" అంది పెళ్ళాం.

'ఈ వేళ జీతాలొస్తాయి' అనబోయి నాలిక కొరుక్కుని, "వస్తున్నా" అన్నాడు.

భోజనం— చింతపండు చారు, నీళ్ళమజ్జిగ.

'ఏం భోజనం! నైకి అందామా? మళ్ళీ ఎందుకు? ఇంకో సీను పటం చాలి.' చొక్కా తగిలించుకున్నాడు.

"నాన్నా! అయిదు పైసలు."

"ఈ వేళ జీతాలొస్తాయి."

'ఈయనకి పిచ్చెక్కేట్టుంది.' వెనక నుండి పెళ్ళాం గొణుగుడు.

వాకిట్లోనే ఎదురైంది శని. చిల్లర కొట్టు శెట్టి.

'వాడికి తెలును ఈ వేళ జీతాలొస్తాయని. పనిగూలా అడగడానికి వచ్చాడు. ఎందుకు? నన్ను కాల్చుకు తినటానికి.' నరసయ్య పంతులు పళ్ళు కొరుక్కున్నాడు.

"చిల్లరకొట్టు బాకీ. . ."

"ఈ వేళ జీతాలొస్తాయి."

"అయ్యా, పంతులుగారూ! సిగరెట్ల బాకీ. . ." కిళ్ళీకొట్టు వాడు.

'వెధవ అలవాటు సిగరెట్లు.'

"ఈ వేళ జీతాలొస్తాయి."

"బాబ్బాబూ! ఒక్క పైసా." రోజూ వెంటపడే కుష్ఠువాడు.

"ఈ వేళ జీతాలొస్తాయి."

మెరక వీధిలో వెళుతున్నాడు నరసయ్య.

"ఏం బావగారూ! కులాసానా? కాస్త మా మీద దయ ఉంచండి."

అటు చూడ్డానికి భయపడ్డాడు నరసయ్య పంతులు.

తెల్లగా సున్నం కొట్టిన గోడ, వింగి



గగన యవనికపై...

ఫోటో—డి. జనార్దన్‌రావు (మహబూబ్‌నగర్)

బొకు ముఖం, రోగిష్ఠి కళ, చర్మం, వెనక నెత్తురు, ఎముకలు, రబ్బరు, దురద, పుళ్ళు, రోగం.

'రోగాలు! పాడు రోగాలు! !'

"ఈ వేళ జీతాలొస్తాయి. హియ్యంత్రం."

తరుచు ఆస్తిక సూత్రాల్ని గురించి ఉపన్యాసాలిచ్చే సహోద్యోగి అప్పారావు కలిశాడు.

"ఏం గురో! వరసయ్యా! కాస్త కాఫీ తాగుదాం."

"ఈ వేళ జీతాలొస్తాయి. హియ్యంత్రం."

"ఇంతాలస్యమా రోజా? ఎన్నిసార్లు చెప్పాలి?" హెడ్‌పంతులు.

'ఈ వేళ జీతాలొస్తాయి' అనబోయి, 'నీ ముఖం. ఆలస్యం అయితే కొంప అంటుకు పోయిందా? నువ్వు బానిసవి. హెడ్మని. హెడ్మబానిస. ఎద్దుబానిస బాగా కుదిరింది' అనుకుని, "సారీ సర్! ఎక్కడ..." అని వాపాడు.

"ఊఁ! సరే! వెళ్ళండి."

"నిన్నటి ద్విపర్ణ సమీకరణాలు హోమ్ వర్కు చేసుకొచ్చారా?"

"ఓహో! చేసుకొచ్చాం."

"పుస్తకా లక్కడ పెట్టండి. చేసుకు రాని వాళ్ళు నిలబడండి."

"అన్నీ తప్పులే బండ వెధవలు. తీసి వేసేటప్పుడు కింద గుర్తులు మార్చి కూడాలని చెప్పాలే? ఇట్టా. ఊఁ. చమ్మంటే!"

"అబ్బ! వెళ్ళి దమురంతా ఉంటేం బాక్. కొడదామా? వద్దా? కొడితే నన్ను ద్వేషిస్తాడు వెధవ. కొట్టకపోతే మరీ మొండికెత్తి పోతాడు.

వెంట్రుకల్ని పట్టుకుని ముందుకీ, వెనక్కీ ఊపితే, అది కొట్టినట్టు లెక్కా? కొట్టనట్టు లెక్కా?"

"పోరా! పో! వెధవాయి."

"ఎవ్రడా వాడు వెనక నవ్వేది?"

"ఎవడా వెధవ బూతుమాట అంటున్నాడు వెనక? విననట్లు తెలిస్తే వాడిని కొట్టాలి. లేకపోతే చులకన. విననట్టు నటిస్తే సరి."

"ఈజీక్వల్స్‌కి అంకెలు అటూ ఇటూ మారేటప్పుడు, హెచ్చించేది భాగించేదిగాను, భాగించేది హెచ్చించేదిగాను అవుతుందని ఎన్నిసార్లు చెప్పాను? వంద సార్లు ఇంపోజిషన్ రాసుకురా ఫో."

"ఆఁ ఇంపోజిషన్ మంచి పద్ధతి. కొట్టకుండా—ఒక వేళ వాడు ఇంపోజిషన్ రాసుకురాకపోతే కొట్టాలా? వద్దా? పోనిద్దూ పాడుగోల ఎవడి క్కావాలి? ఇదంతా ఉద్ధరించాలని ఎవడికి పట్టింది? ఎవడికీ లేని దురద నాకుమాత్రం ఎందుకు? చావనీ. ఈ ప్రపంచాన్ని చావనీ. నా కసి తీరుతుంది.

"ఎందుకు నీ కసి? ఎవరిమీద నీ కసి?"

"ఎవ్రడా వాడు? లెక్క తెలియలేదా?"

"ఎట్లా తెలుస్తుంది? నిన్న చెప్పినప్పుడు ఎక్కడ ఉన్నావ్? సరే! ఇట్టా, నీ చేత చేయిస్తాను. రెండు సమీకరణాల్లోని ..."

"ఇటువంటి శ్రద్ధగల కుర్రవాళ్ళని ఉద్ధరించాలి. మేధావులు, సైంటిస్టులు అయేది వీళ్ళే. గొప్ప జీనియసుల్ని తయారు చేసే బృహత్తరమైన బాధ్యత నీ భుజ స్కంధాలపై ఉంది, మై డియర్ వరసయ్య పంతులూ! అందుకే తయూరా

లాట్రీలు గూడుమీద చినుగుతుంటాయి."

"అహ్హహ్హ! చూశావా? ఇంతే! సింపుల్! లెక్కని తెలివిగా ఆలోచించి, అర్థంచేసుకుని, చేయటానికి ప్రయత్నించాలి. అంతేగాని బండగా ..."

"చూశావా! ఆ పిల్లవాడి మొహం ఎలా వికసించిందో, ఆహా! ఆనందం. బ్రహ్మానందం. వీడొక రోజు పెద్ద పెద్ద సైంటిస్టై — 'మాస్టారూ! నమస్కారం' అంటే ఎంత గొప్ప అసలు జీనియసువి నువ్వేనోయ్, వరసయ్య పంతులూ! ఎందుకంటే, జీనియసుల్ని

## కె. నాగేశ్వరరావు

తయారు చేయటానికి అవసరమైన నైపుణ్యం నీ దగ్గర ఉన్నది గనక. అయినా, మనకి పబ్లిసిటీ ఎందుకు? నిజమైన దాత, సేవకుడు పబ్లిసిటీ కోరరు. ఈ స్టైల్లో ఏదో తెలుగు పద్యం, తెలుగు క్రామెడీ పంతులు పిల్లలకు చెబుతుంటే నిన్న గుర్తు! గుప్తంగా ఉండి ఆత్మానందం అనుభవిద్దాము! హహ్హహ్హ!"

గడ్డం నిమురుకున్నాడు. గరుగ్గా తగిలింది.

'ముళ్ళదారిలో ఆనంద వాహిని, భలే.'

"ఎవ్రడా అక్కడ? ఏమిటి? క్లాసులో అప్పర్లన్స్లి తప్పా?"

'ఏడవమను. తప్పుకాక ఒప్పా? అసలు వేమన ఏమన్నాడు? బ్రహ్మ వేళ ఎప్పి పాడైన వేళలన్నాడు. నీ సృష్టి

అఘోరించి పకోడీలు తిప్పట్టుందోయ్, ఏడిచి మొహం కడిగినట్టుందోయ్ అని తిట్టేశాడు. మరి కాక ఏమిటి?'

"వెధవాని వెధవ! అప్పర్లతో నీకేం పనిరా? అప్పర్లు చూసి ఎట్టాగో అట్టా లెక్క దిట్టించడానికా? (చిన్నప్పుడు నే నిట్లాగే చేసేవాడినిలే.) అబ్బో! మా పంతుల్ని భలే బోల్తా కొట్టించేవాడిని. మీలాగా ఉసూరు మొహాల్లా ఉండేవాడి ననుకుంటున్నార్రా, చచ్చు వెధవల్లారా! అబ్బో! అవన్నీ గోల్డెన్ డేస్! మళ్ళీ తిరిగి రావు. నేను చెప్పిన పద్ధతి ప్రకారం లెక్కల్చేయక అప్పర్లతో నీకేం పనో కూర్చో!, సిట్ డౌన్!"

"ఊఁ. ఈ లెక్క త్రెయ్యని వాళ్ళు నించోండిరా."

క్లాసంతా కలయ చూశాడు.


'నా పెళ్ళామూ ఇంతే! బియ్యంలో మట్టిగడ్డలు ఏరటానికి వేళ్ళతో ఇలాగే బియ్యంలో రౌండు వేస్తుంది. పెళ్ళి ముందు దాన్ని చేసుకున్నాక ఎప్పుడూ సుఖపెట్టలేదు. దా న్నెప్పుడూ కసురుకోవటమే. ఇప్పుడేం చేస్తుంటుంది? బహుశా బియ్యం ఏరుతూ ఉంటుంది. ఇద్దరం ఒకే పని చేస్తున్నామన్న మాట. తీరిక ఉంటే అది చేసే పని ఇదే.

'అవును! ఏరటానికి బియ్యం లేవని అన్నట్టుంది. వెధవగోల, క్లాసులో కూడా ఇదే గోలా?'

'అదుగో హెడ్ పంతులు కూడా వింటుంది. హోమ్ వర్కు ఒక్క రోజన్నా చెయ్యవేం? కళ్ళపోడు, ఎత్తు పళ్ళు, సళ్ళ పోలు, చట్టి ముక్కు—ఎంత చక్కటి కూతుర్ని కన్నావురా, హెడ్ పంతులూ!

# ఒక దీపం వెలిగింది

## శ్రీమతి వేరెళ్ళ రామలక్ష్మి నవల 26-6-74 సంచికలో ప్రారంభం



ఎద్దు పంతులూ! బాగా సరిపోయింది. దీనికి పెళ్ళెట్టా చేస్తావ్? నా మీద పెత్తనం చేయటం అనుకున్నావా పెళ్ళి చెయ్యటం అంటే?'

"ఎందుకు చేయలేదు?" గద్దించాడు.

ఎర్రపళ్ళు ఇంకా ఎర్రింది. కళ్ళ జోడు పైకి లేచింది. ముక్కు చిట్లించింది. అంటే నవ్వింది అన్న మాట.

'అబ్బో! చూడలేం. ఇంటి కెళ్ళి వాళ్ళయ్యతో చెబుతుందేమో హోమ్‌వర్కు ఎవర్నీ అడక్కుండా తన్నే అడుగుతున్నావని.'

"కూర్చో! నోరు మూసుకురా."

'ఈ రౌడీ వెధవ ఒకడు. ఏ రోజూ హోమ్‌వర్కు చేయడు. క్లాసుకు ఒకడు. ఇల్లాంటి వాడు తయారు. కూసే గాడిద మేసే గాడిదను చెడగొట్టినట్టు వీడిని చూసి ఇంకొంత మంది రౌడీ వెధవ! పంతుళ్ళ ప్రాణాల్ని, శాంతిని, వీలైతే మానాన్ని హరించటానికి తయారు. వీడిని వదలకూడదు.'

"ఎందుకు చేసుకు రాలేదు? నవ్వుతావేం? రోజూ ఇదే వరస. ఇలా అయితే బడికి ఎందుకు? ఊఁ బెంచీ ఎక్కు! ఎక్కు!"

'ఎక్కడేం! బెత్తం తీసుకు రావటం దామా మానేటప్పి? చావనీ! వాడు చేస్తేనేం? చస్తేనేం? ఎవడికి నష్టంది వాళ్ళే నష్టాలేం? ప్రభుత్వం వారే పరీక్షలు వద్దన్నారు. పూజ్యులైన తల్లి తండ్రులు మా అబ్బాయికి చదువెందుకు, క్లాసు, కట్నం కావాలి గాని అంటున్నారు. అంతగా మాట్లాడితే నీ బోడి పెత్తనం ఏమిటోయ్, పంతులూ, మార్కులు వేయించుకుంటాం అంటారు. పిల్లవాడేమో నాకు చదువెందుకు, కాపీ ఎట్లాగో అట్లా కొట్టుకుంటానోయ్, అలిగా, మాట్లాడితే బజార్లో పట్టుకు తన్నుతా నంటాడు. కాపీ కొట్టనీకపోతే కొందరు పట్టుకుంటాడు. ఇంతకీ కావల సింది, పట్టేది నా బోటి వెర్రివాళ్ళ కేనా? చావనీ! అందర్నీ చావనీ! ఈ ప్రపంచాన్ని చావనీ! నా కసి తీరుతుంది. ఏమిటి నీ కసి? ఎందుకు నీ కసి? ఎవరి మీద నీ కసి? ...'

"కూర్చో, నాయనా! కూర్చో!" రౌడీ వెధవ కూచున్నాడు.

'వాడికి లొంగిపోయినట్లు తెలియకూడదు. విసుగువల్ల వదిలేసినట్టు మొహంలో కనబడాలి. అయినా, పిల్ల వెధవంకి తెలియదా? అబ్బబ్బ! తల పగిలి పోతూంది. ఇంకా నయం మానేటర్ని బెత్తం తెమ్మన్నాను కాను. ఈ రౌడీవాడు ఆ బెత్తం పట్టుకు విరిచేసేవాడు. లేదా నాకేసి తిప్పేవాడు. హోమ్‌వర్కు చెయ్యని మిగతా పిల్లల్ని ఏం చేద్దాం? కొడదామా? ఎందుకొచ్చిన పని, చావనీ! అమ్మయ్య! బెల్లు. ఫ్యూన్ వీరయ్యకు థాంక్స్.'

"ఊఁ. చేసుకు రానివాళ్ళంతా రేపు చేసుకురండి. ఎల్లుండి త్రివర్గ సమీకరణాలు మొదలెడదాం."

'ఏం పని లేదు. ద్వివర్గ. తరవాత త్రివర్గ. రెండు అప్పులు. వాటిని తీర్చటకు మూడు అప్పులు. అమ్మగో! సోడ్ పంతులు కూతురు నవ్వుతుందేం? పిచ్చి ముండ! ఏమిటో దాని బతుకు. ఎట్లాంటి మొగుడొస్తాడో. చూస్తే జాలేస్తుంది. వెధవ లెక్కలు. వెధవ పంతులుద్యోగం. పిల్లల్ని అనవసరంగా ద్వేషించవలసి వస్తోంది. అది ద్వేషించటమా? అబ్బ! పోనిద్దూ వెధవ డిస్కషన్.'

స్టాఫ్ రూమ్‌లో అప్పారావు పంతులు ఆర్థిక సూత్రాన్ని గురించి అనర్గళంగా ఉపన్యాసం ఇస్తున్నాడు. చాలా మంది పంతుళ్ళకి అప్పారావు పంతులు అలా జోల పాడంటే నిద్ర పట్టదు. తలకాయ బెంచీమీద నుండి కిందికి జరగటంతో కలుక్కుమని, ఉలిక్కిపడి లేచిన సైన్సు పంతులు — "అసాేం, అప్పారావ్? ఇండియా ఆర్థికంగా అభివృద్ధి చెందా లంటే ఏమేం చర్యలు తీసుకోవాలంటావ్!" అన్నాడు ప్రశ్నా ధోరణిలో.

"అలా అడగండి, చెబుతాను" అని విజృంభించాడు అప్పారావు పంతులు, సైన్సు పంతులు కాసిని కాఫీ నీళ్ళిప్పిస్తే బాగుండేమోనని.

అప్పారావుకి నిశ్చయంగా తెలును, అతిథి గిచ్చినా సైన్సు పంతులు కాఫీ చుక్క విదల్చడని. అయినా, కృషి చెయ్యటం మానకూడదా?

సైన్సు పంతులు మళ్ళీ నిద్రలోకి జారాడు. అప్పారావు వంటబడితే ప్రమాదమని దూరంగా వెళ్ళి నీడన కూర్చుందామని కదిలాడు వరదయ్య పంతులు.

కొత్తగా వచ్చిన స్కూలు తెలుగు పంతులు "క్రామేడ్, వరదయ్య గారూ..." అంటూ ఏదో చెప్పబోయాడు.

వరదయ్య పంతులు భయపడుతూ అటూ ఇటూ చూశాడు.

"మనం ఇలా భయపడుతుంటే లాభం లేదు, క్రామేడ్! మనలో దాగి ఉన్న శక్తి మనకి తెలియదు. ఈ నాటి సామాజిక వ్యవస్థ . . ."

"అవును! మీ కళ్ళు ఎర్రగా ఉన్నాయి, రాత్రి నిద్రపోలేదా?"

"ఎలా నిద్రపడుతుంది, క్రామేడ్! ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో పీడింపబడుతున్న ఈ అసంఖ్యాక జనావళిని తలుచుకుంటే నిద్ర. ఎలా పడుతుంది, క్రామేడ్! రాత్రి ఒక గేయం వ్రాశాను, వినండి, క్రామేడ్."

"నేను క్లాస్ తయారు కావాలి. తరవాత వింటా."

"మనం ఇలా భయపడితే లాభంలేదు, క్రామేడ్." వెనకనుండి.

సాయంత్రం...

"ఏం గురో! వరదయ్యో ..." అప్పారావు అరిచాడు.

"ఈ వేళ నీకూ జీతం వచ్చిందా?"

"అసలు మన ఇండియా ఆర్థి కంగా.."

'ఎద్దురే! కాఫీ ఇప్పిస్తా.'

"ఈ నెల మొత్తం ఏదో ... రూపాయల చిల్లర" కళ ... తన ... తో అన్నాడు.

"ఊఁ. ఊఁ. ఇదిగో!"

'తమిళుడు దోచుకు పోతున్నాడు. ఊఁ. పోనీలే! వెధవ విభేదాలు. మనకి విశ్వమానవ దృష్టి ఉండాలి.'

మెరక వీధి పిల్ల జ్ఞాపకం వచ్చింది.

'పాపం! వాళ్ళూ మనుషులే! ఏమిటి వాళ్ళ జీవితం. కాసిని మల్లెపూలు, ... మిఠాయి కొనుక్కెళ్ళదాం. ఎవరన్నా చూస్తేనే చూడనీ! చావనీ!'

"ఏం బావగారూ! కులాసానా? ... మా మీద దయ ఉంచండి."

"ఇదిగో, నీ కోసం మల్లెపూలు, మిఠాయి పొట్లాం."

"మీ రెంత మంచివారు, బావగారూ! ప్రతి నెలా నా కిలా ఇస్తారు. ఒక్కసారి మా ఇంటిని పావనం చేయరూ? మీ కెం వయసు మించిపోయిందని. ముప్ఫయి అయిదు కూడా దాటవేమో?"

సర్వం తెలిసిన ప్రవక్తలాగ కళ్ళు మూసి, చిరునవ్వు నవ్వి ముందుకు సాగాడు.

ఉప్పు బజారు వస్తే వెంకమ్మ దగ్గర పెళ్ళాం గాజులున్నట్టు జ్ఞాపకం వచ్చింది.

పెళ్ళాంమీద విపరీతమైన జాలి వేసింది.

'పిచ్చిముండ!' కంట్లో నలకపడింది. మల్లెపూల పొట్లాం కొన్నాడు. పిల్లలకు మిఠాయి పొట్లాలు కట్టించాడు.

"మాటంటే మీది, పంతులుగారూ! మీబోటి వాళ్ళ కిచ్చినా అందం, చందం, మాటమీద నిలబడతారు. మళ్ళీ అవసరం అయితే వస్తుందండేం?" అంది వక్కి వెంకమ్మ డబ్బులెక్కపెట్టుకుని, తిరిగి ఇవ్వవలసిన అయిదు పైసల సంగతి ఎత్తకుండా.


'దొంగముండ! అయిదు పైసలు ఎగ్గొట్టానికి ఎత్తు, పోనీలే! అవసరానికిస్తుంది. అంతే చాలు.'

"బాబూ! పైసా!" కుష్ఠువాడు వెంట పడ్డాడు.

'ఏమిటో వీళ్ళ బతుకు. వీళ్ళా ఎవ్వరు... జీవులే! కాని, అనాథలు.'

పది పైసల బిళ్ళ టంగుమని వేశాడు.

ఆ రోజు రాత్రి నరసయ్య పంతులు పెళ్ళాం చేతికి గాజులు తొడిగి, తలలో మల్లెపూలు ముడిచి, బాకీ తీర్చగ మిగిలి




యున్న రూపాయల్ని చేతిలో ఉంచాడు.

"... ... ... వచ్చిందట. ఉత్తరం వచ్చింది."

ఆ ఉత్తరంలోని అక్షరాలు పురుగులు, తేళ్ళలాగ కనిపించాయి.

"..." ... ...

'ఈ ప్రపంచం ఎందుకు తగలడి పోదో నాకు చచ్చినా అర్థం కావటంలేదు ... ప్రపంచ ధ్వంసం వస్తే అంతా వస్తే బాగుండును. నా కసి తీరుతుంది. ఎవరిమీద నీ కసి? ఎందుకు నీ కసి?...'

* * *

"ఇదుగో! ... అయిపోయింది. మా చెల్లికి మధ్యాహ్నం పూరీలు చేసేటికి ..."

"... తినడుగా ... తినకపోతే మాటికీ ఏడవరామా? అన్నీ తిన్నారు."

"నాన్నా! అయిదు పైసలు."

"పైసా అడిగావంటే ... పగలగొడతాను."

"అయ్యో! ... ... తెచ్చారా? బాకీ పెరిగిపోయింది."

"కొద్దిగా తాళండి."

"బాబూ! కుష్ఠువాణ్ణి. పైసా!"

"ఛీ! వెధవ న్యూసెన్సు. ఛో ఛో!"

"గురో! నరసయ్యో! మన ఇండియా ఆర్థికంగ ..."

"నోరు ముయ్యి, డబ్బుల్లేవు."

"బావగారూ! కులాసానా? కొన్ని మా మీద దయ ఉంచండి."

'రోగాలు! పాడు రోగాలు.'

"తీరిక లేదు."

"ఇంతాలస్యమా రోజూ? ఎన్నిసార్లు చెప్పాలి?"

'పొద్దు పోనిస. పొద్దు పోనిస. బాగా కుదిరింది.'

"నిన్నటి త్రివర్ణ సమీకరణాలు. హోమ్ వర్కు చేసుకొచ్చారా? చేసుకురాని వాళ్ళు నిలబడండి." (కొడదామా? వద్దా?) అన్నీ తప్పులే బండ వెధవలు...

ఇంపోజిషన్ ... ఇంతే సింపుల్ ... తొడి వెధవ ... బోడి వెధవ ... ఎత్తు పళ్ళు, కళ్ళజోడు, నల్లతోలు, చట్టి ముక్కు. ఎంత చక్కటి కూతుర్ని కన్నావురా, హెడ్ పంతులూ. ఎద్దు పంతులూ. బాగా కుదిరింది.

"క్రామేడ్, నరసయ్యగారూ! మనం ఇలా భయపడితే లాభం లేదు. నేను రాత్రి రాసిన గేయం వినండి."

"సారీ! టెవనీ కి తయారు కావాలి."

"వెంకమ్మగారూ! మీతో పని పడింది."

"మీబోటి వాళ్ళ కిచ్చినా అందం, చందం ..."

'చావనీ! ఈ ప్రపంచాన్ని చావనీ! నా కసి తీరుతుంది. ఎవరి మీద నీ కసి? ఎందుకు నీ కసి?'

* * *

పదో తారీఖు సాయంత్రం.

సరాసరి ఇంటికి వెళ్ళ బుద్ధి కాలేదు. ఆ రోజు మధ్యాహ్నం చెల్లెలు వెళ్ళిపోయి ఉంటుంది. వక్కి వెంకమ్మ దగ్గర తెచ్చిన పందలో చివరి సున్నా మాత్రం పోయి, పది మిగిలి ఉన్నాయి.

కసిగా ఉంది. కసి! కసి!!

'చావనీ! ఈ ప్రపంచాన్ని చావనీ! నా కసి తీరుతుంది. ఎవరిమీద నీ కసి? ఎందుకు నీ కసి?'

"బాబూ! పైసా!" కుష్ఠువాడు వెంటబడ్డాడు.

వాడిని చూడగానే తన్నుదామనిపించి, రూపాయి నోటు నలిపి దొప్పెలో వేసి, "చావు!" అని అరిచాడు.

"ఏం గురో! నరసయ్యో!" వెనక నుండి పరుగెత్తుకొచ్చాడు అప్పారావు.

"ఏం? కాఫీ కావాలా?" అరిచాడు నరసయ్య పంతులు.

"అసలు మనఇండియా ఆర్థికంగా..."

"నోరుముయ్! ఊఁ. తిను. నీ పొట్ట పగిలిందాకా తిను. తినకపోతే చచ్చావే!"

"నీ కేమన్నా పిచ్చెక్కిందా?" అదిరి పోయాడు అప్పారావు.

కొత్త కుర్ర తెలుగు పంతులు కని పించి, "క్రామేడ్ ..." అన్నాడు.

"ఏమిటి?"

"నా గేయం చదువుతాను, వినండి. రాత్రి రాశాను.

పతితులారా! భ్రష్టులారా! ..."

"కాఫీ."

"కాదు. తరవాత అంతా మార్పే. అంతవరకే కాఫీ. కాఫీ ఏమిటిలే! మాటలు ఒకరి సొత్తా."

"సరే! నే పోతున్నా."

"ఏం బావగారూ! కులాసానా? మా మీద దయ ఉంచండి." మెరక వీధి పిల్ల. రోజూ తన భార్య, తన చెల్లెలికోసం మధ్యాహ్నం పూరీలు వండేది. అందు కోసం గోధుమ పిండి, ఉప్పు నీళ్ళు కలిపి పిసికేది. అలా పిసకాలనిపించింది ఆ పిల్లని

'రోగాలు! పాడు రోగాలు!'

"ఆఁ. ఈ వేళ దయ ఉంచుతా." మొరటుగా తోసుకుని లోపలి కెళ్ళాడు.

"ఇన్నాళ్ళకి బావగారికి మా మీద దయగలిగింది."

"చావు." జేబులో మిగిలిన డబ్బుల్ని విసిరి మొహాన కొట్టాడు.

'రోగాలు. పాడు రోగాలు.'

ఏదో పొర దిగిపోయింది. మత్తు వదిలింది. కసి తీరింది.

"నీళ్ళు తోడు." పెళ్ళాన్ని గద్దించాడు ఇంటి కెళ్ళి.

కసి! కసి!! ఎందుకు కసి? విముక్తి లేనందుకు.

అవును! అర్థమైంది. విముక్తి లేక కసి!

మేధకీ, వైపుణ్యానికీ తావులేని ఈ ఊబిలాంటి దినచర్యలోనుండి, ఎప్పటికీ తీరని ఈ కష్టాలనుండి బయట పడలేక కసి. విముక్తి లేక కసి! పేదవాడి కోపం పెదవికి చేటు. సామాన్యుడి కసి...?

భారీరూమ్ తలుపేసుకుని బావురు మని కసితీరా ఏడిచాడు నరసయ్య పంతులు.